విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను బుధవారం కలెక్టర్ పి రాజాబాబు తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నెలవారి తనిఖీలో భాగంగా కలెక్టర్ ఆవరణలోని ఈవీఎం గోడౌన్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి ఈవీఎం గోడౌన్ తనిఖీ చేశారు. సీసీ కెమేరాలు పనివిధానం ఆరా తీశారు. సెక్యూరిటీ పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ల్యాండ్ స్కేప్ డెవలప్‌మెంట్‌లో భాగంగా పనులు పరిశీలించారు. సందర్శకులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి మెండు సురేష్, సిబ్బంది శ్యామ్ తదితరులు ఉన్నారు.

రాహుల్ గాంధీ కారుపై దాడి హేయమైన చర్య

విశాలాంధ్ర-మచిలీపట్నం : పశ్చిమ బెంగాల్ లోని మల్దాలో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ కారుపై దుండగులు దాడి చేయడాన్ని మచిలీపట్నం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడమంచిలి చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దీనికి కారణం బీజేపీ నాయకులు వారి క్యాడర్ అన్ని చంద్రశేఖర్ పేర్కొన్నారు.రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ జోడో యాత్ర కు వస్తున్న ప్రజల స్పందనను సూచీ భారతీయ జనతా పార్టీ నాయకుల్లో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, ప్రజల ఆదరాభిమానాలు రోజు రోజు కు రాహుల్ గాంధీ పట్ల పెరుగుతున్న సందర్భముగా భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఓర్వలేక యిటువంటి దిగజారిన చర్యలకు తెగబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆదరాభిమానాలు ఉన్నత కాలం ఉడత ఊపులకు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ రానున్న రోజులో ప్రధాన మంత్రి కావడం తథ్యం రాహుల్ గాంధీ కారు అద్దాలు పగలడం అక్కడ ఉద్రిక్తత నెలకొనడం దాడి నుంచి రాహుల్ గాంధీ సురక్షితం గా బయటపడట్టం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సంతోషం కలిగించే అంశం అని చంద్రశేఖర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి మంచి జరగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రార్థనలు పూజలు నిర్వహించారు.

ఎంపీడీవో పనితీరు ప్రశంసనీయం

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో చల్లపల్లి మండలాన్ని జిల్లాలో ముందంజలో ఉంచడంలో ఎంపీడీవో సిహెచ్.చిన రాట్నాలు పనితీరు ప్రశంసనీయమని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ చే అభినందించబడి ప్రశంసా పత్రం అందుకున్న ఎంపీడీవో చిన్న రాట్నాలను సురేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ కులగణన,ఉపాధిహామీ పథకం, వైయస్సార్ పెన్షన్ కానుక తదితర పలు సంక్షేమ పథకాల అమలులో క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బందిని,వాలంటీర్లను సమన్వయం చేస్తూ అర్హులకు పథకాలు సక్రమంగా అందేలా ఎంపీడీవో చూపిన చొరవ అభినందనీయమన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిబద్ధత, నిజాయితీతో పని చేస్తేనే ప్రభుత్వము పై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందన్నారు. మండలంలో ప్రజలు, ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ అన్ని వర్గాల మన్ననలను పొందారని సురేష్ బాబు కొనియాడారు.ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్, బి. శరత్, ఎం. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో అనూహ్యకు సత్కారం

విశాలాంధ్ర-ఘంటసాల : మండల పరిధిలోని తెలుగు రావు పాలెం గ్రామంలో ఉన్న ఆర్సీఎం చర్చి వార్షికోత్సవం సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎంపీడీవో టి అనూహ్య కు సొసైటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. బదిలీపై ఉంగుటూరు మండలం వెళ్తున్న ఎంపీడీవో గారిని మరల ఘంటసాల మండలం ఎంపీడీవో గా రావాలని గ్రామ సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు కోరినారు. మా లంక అభివృద్ధికై తమరు వచ్చిన వెంటనే శ్రద్ధ తీసుకునేందుకు సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ గోల్కొండ శ్రీనివాస రావు పాల్గొన్నారు.

అన్నదానం

విశాలాంధ్ర-పెడన : అన్ని దానాల్లో కల్లా విద్యాదానం తో పాటు అన్నదానం మరింత గొప్పదని పెడన మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని బొడ్డు నాగయ్య జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షులు ఆయుబ్ ఖాన్ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు భోజనం వడ్డన చేశారు. ఈ సందర్భంగా కటకం నాగ కుమారి మాట్లాడుతూ బొడ్డు నాగయ్య జూనియర్ కళాశాలలో 51 రోజులుగా దాతల సహకారంతో మధ్యాహ్న భోజనం కార్యక్రమం నిర్వహిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, లైబ్రరీయన్ పేరిశెట్టి నాగ రవి, అధ్యాపకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వైసిపి మైనార్టీ నేత అయూబ్ ఖాన్ను ఆదర్శంగా తీసుకుని పెడన పట్టణానికి చెందిన ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ముందుకొచ్చి మధ్యాహ్న భోజన కార్యక్రమానికి చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపల్ కౌన్సిలర్లు కటకం ప్రసాద్, కొసనం కరుణ కుమారి, బాబులాల్, మచిలీపట్నం నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్ యరనెస్ట్, పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్ మతిన్ ఖాన్, వైసిపి నాయకులు ఎండి ఉస్మాన్(ఫిరోజ్ రాయల్), టైలర్ ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

అబద్ధపు ప్రచారాలు నమ్మొద్దు : సింహాద్రి

విశాలాంధ్ర-మోపిదేవి : ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు చెప్పే అబద్ధపు వాగ్దానాలను నమ్మవద్దని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో బుధవారం నాలుగో విడత ఆసరా పథకం కార్యక్రమాన్ని వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రమేష్ బాబు పాల్గొన్నారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. మహిళ ప్రజా ప్రతినిధులతో కలిసి రమేష్ బాబు జ్యోతి ప్రజ్వలన చేశారు. మోపిదేవి మండలంలోని 708 డ్వాక్రా గ్రూపులలోని 7,108 డ్వాక్రా సభ్యులకు రూ. 7 కోట్ల 41 లక్షల 27 వేల 46 రూపాయల చెక్కును రమేష్ బాబు మహిళలకు అందజేశారు. డ్వాక్రా మహిళలకు ఆసరా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి), మండల సమైక్య అధ్యక్షురాలు మోటుపల్లి సునంద, కార్యదర్శి రాజులపాటి నాగమల్లేశ్వరి, ట్రెజరర్ కోసూరు మాధవి లత, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పిఏసిఎస్ చైర్ పర్సన్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు పెద్ద సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

నిబద్ధతగల కమ్యూనిస్టు రామసుబ్బయ్య

విశాలాంధ్ర-చల్లపల్లి : నిబద్ధతగల కమ్యూనిస్టు కామ్రేడ్ మల్లుపెద్ది రామసుబ్బయ్య అని సీపీఐ, రైతు సంఘం నాయకులు పరుచూరి శ్రీనివాసరావు ప్రశంసించారు. దివిసీమ కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకుడు, కృష్ణా జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్, వక్కలగడ్డ పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు మల్లుపెద్ది రామ సుబ్బయ్య 4వ వర్ధంతి మండల పరిధిలోని వక్కలగడ్డలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాసరావు మాట్లాడుతూ కామ్రేడ్ రామసుబ్బయ్య నిబద్ధతగల కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, పేద ప్రజలందరి వాడీగా ప్రశంసలందుకున్నారని కొనియాడారు. పార్టీ అగ్ర నాయకులు కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న రామసుబ్బయ్య అనేక భూ పోరాటంలో కీలక భూమిక పోషించారని అన్నారు. వక్కలగడ్డ గ్రామాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దటంలో పార్టీలకతీతంగా పనిచేసేవారిని కొనియాడారు. తాను నమ్మిన కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల కోసం కడవరకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా జీవితాన్ని గడిపారని తెలిపారు. వక్కలగడ్డ గ్రామాభివృద్ధిలో కమ్యూనిస్టు పార్టీ మార్కు వేసిన రామసుబ్బయ్య ఈ తరం నాయకులకు ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి రామ సుబ్బయ్య అహర్నిశలు కృషి చేసే వారిని ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకుని ఈ తరం నాయకులు కమ్యూనిస్టు పార్టీ గ్రామ స్థాయి నుండి బలోపేతానికి కృషి చేయడమే ఆయనకి నిజమైన నివాళి అన్నారు.

సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి అద్దాడ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పరి తపించే రామసుబ్బయ్య వక్కలగడ్డలో పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమించే వారన్నారు. ఆయన చూపిన బాటలోనే వారి వారసులు సైతం నడుస్తూ పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని కొనియాడారు. రామ సుబ్బయ్య కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకొని కమ్యూనిస్టు పార్టీ కుటుంబాలు పార్టీ బలోపేతం కోసం తమ వంతు సహకారం అందిస్తే పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఎంతో మంది కమ్యూనిస్టు దిగ్గజాలను అందించిన ఘన చరిత్ర దివి తాలూకాకు ఉందని వారి ఆశయాలను ముందుకు తీసుకువెళుతూ కమ్యూనిస్టు పార్టీని, ప్రజా సంఘాలను బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుండి పార్టీ శాఖలను బలోపేతం చేయాలని కోరారు. పిఏసిఎస్ అధ్యక్షులు అనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ వక్కలగడ్డ సహకార సంఘం అధ్యక్షుడిగా పనిచేసిన రామసుబ్బయ్య సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడేవారని గుర్తు చేశారు. దేశానికే ఆదర్శంగా వక్కలగడ్డ సహకార సంఘం నిలబడిందంటే దానికి రామసుబ్బయ్య వేసిన పునాదుల కారణమని పేర్కొన్నారు. తొలుత పార్టీ నాయకులు, కార్యకర్తలు రామసుబ్బయ్య విగ్రహానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్ లర్పించారు,

శ్రీనివాసరావు దంపతులకు సన్మానం

దివి ఏరియా సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ పరుచూరి శ్రీనివాసరావు, భారతీ దంపతులను సీపీఐ దివి ఏరియా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, మల్లు పెద్ది రత్నకుమారి మల్లుపెద్ది బోసు, మల్లుపెద్ది అజయ్ కుమార్, హనుమానుల రాణి కుమారి, పాలడుగు రత్నకుమార్, కంఠంనేని జోత్స్నదేవి, అట్లూరి వెంకటేశ్వర రావు, మల్లుపెద్ది లెనిన్, కొల్లూరి శ్రీధర్, నక్కా శ్రీనివాసరావు, మల్లుపెద్ది రాజా, ఆర్ఎంపి శేషు, తదితరులు పాల్గొన్నారు. తొలుత వక్కలగడ్డ ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు ఆహూతులను ఆలోచింపచేసాయి.

నేర రహిత జిల్లాగా మారుస్తా : ఎస్పీ నయీమ్

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : కృష్ణా జిల్లాను నేరరహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తానని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అద్నాన్ నయీమ్ అస్మి అన్నారు. బుధవారం ఎస్పీగా ఛార్జి తీసుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతలను పరిరక్షించడంలో, ప్రజా సమస్యల పరిష్కారంలో, మహిళల భద్రతను పెంచడంలో ప్రధాన భూమిక పోషిస్తానని, సిబ్బంది సంక్షేమం లో రాజీ పడేది లేదని వారి సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తానన్నారు. ఎస్పీని పోలీస్ అధికారులు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు పి జాషువా ఎస్పీగా బాధ్యతలు నిర్వహించగా సాధారణ బదిలీల్లో భాగంగా చిత్తూరు జిల్లా ఎస్పీగా బదిలీ కావడంతో ఆ స్థానంలో అద్నాన్ నయీమ్ అస్మి బాధ్యతలు స్వీకరించారు. ఎస్పీని ఏఆర్ అడిషనల్ ఎస్పి ఎస్.వి.డి.ప్రసాద్, సబ్ డివిజనల్ డిఎస్పీలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. 2013 సంవత్సరం ఐపీఎస్‌గా ఎంపికై రంపచోడవరంలో అడిషనల్ ఎస్పీగా, కడప జిల్లాలో ఓఎస్డిగా, విశాఖపట్నం సిటీలో డిసిపిగా, ఈస్ట్ గోదావరి ఎస్పీగా, గ్రేహౌండ్స్ ఎస్పీగా, ఏసీబీ ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తూ, సాధారణ బదిలీల్లో భాగంగా కృష్ణా జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఎస్పీ మాట్లాడుతూ ఐపీఎస్‌గా ఎంపిక కాబడినప్పుడు ట్రైనింగ్ ఐపీఎస్‌గా ఈ జిల్లాకి వచ్చి శిక్షణ పొందాను మళ్లీ శిక్షణ పొందిన జిల్లాలోనే బాధ్యతలు నిర్వహించడం సంతోషంగా ఉందని, జిల్లాను నేరరహితంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానన్నారు. సిబ్బంది సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా ముందు ఉంటానని, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని, అలాగే మహిళల భద్రత కు ప్రధాన భూమిక పోషిస్తూ, మహిళలకు రక్షణ కల్పిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, పలు సూచనలు చేశారు.

నమూనా పోలింగ్ కేంద్రం

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : ఓటు హక్కు వినియోగించుకోవడంపై విద్యార్థులకు అవగాహన ఓటర్లకు అవగాహన కల్పించేందుకు కలెక్టరేట్లోని ఎన్నికల విభాగం మచిలీపట్నం కలెక్టరేట్ ఆవరణలో నమూనా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. భాగంగా బుధవారం కలెక్టరేట్ లోని నమూనా పోలింగ్ కేంద్రాన్ని స్థానిక విజయానంద కళాశాల విద్యార్థులు సందర్శించారు. నమూనా పోలింగ్ కేంద్రంలోని సిబ్బంది విద్యార్థులకు ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానం పట్ల అవగాహన కల్పించారు.

రైతు బజార్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : స్థానిక రైతు బజార్ నందు సుమారు 28 లక్షల రూపాయలతో రైతు బజార్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మచిలీపట్నం నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ శ్రీ పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు). ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి చిటికిన వెంకటేశ్వరమ్మ ,డిప్యూటీ మేయర్ లు మాడపాటి విజయలక్ష్మి,శీలం భారతి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంచర్లపల్లి విజయ సారధి,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు మరియు వివిధ డివిజన్ల ఇంచార్జ్ లు ,కో ఆప్షన్ సభ్యులు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు,గ్రామ సర్పంచ్ లు,కాంట్రాక్టర్ గణేశన వెంకటేశ్వరరావు,ఎస్టేట్ ఆఫీసర్,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నవ్విపోదురు కాక నాకేమిటి అన్న రీతిలో ప్రభుత్వ కార్యక్రమాలు ఉంటున్నాయని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమా?ప్రైవేటు కార్యక్రమమా? అర్థం కావడం లేదని, వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ప్రభుత్వ కార్యక్రమాలలో ముఖ్య పాత్ర పోషించడం అధికారుల చేతకానికానమని, వీటిని ప్రోత్సహిస్తున్న అధికారుల పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

భూ హక్కు చట్టానికి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేయాలి : మండలి

విశాలాంధ్ర-చల్లపల్లి : భూ హక్కు చట్టానికి వ్యతిరేఖంగా ప్రజల్ని చైతన్యపరచాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లిలోని చండ్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో భూ హక్కు చట్టంతో కలిగే నష్టాలు, అనుసరించాల్సిన పోరాట పంథాపై బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, భూ హక్కు చట్టంపై ప్రభుత్వమే వెనుకడుగు వేసేలా ఐక్యంగా కలిసి పోరాడుదామన్నారు. రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులే చట్టాలను ఉల్లంఘిస్తున్న పరిస్థితులు ఉన్నాయని, అవినీతికి అధికారులే ఆజ్యం పోస్తున్న పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ధరణి పోర్టల్ కారణంగా ఎన్నో సమస్యలు వచ్చాయనీ, కేసీఆర్ ఓటమికి అదో ప్రధాన కారణమన్నారు. తహసీల్దార్లు అధికార పార్టీకి కీలుబొమ్మలుగా మారారనీ, ఏ చట్టాన్నీ కాపాడే పరిస్థితిలో వారు లేరన్నారు. మట్టి, ఇసుక దందా, సీఆర్ డ్ పరిధిలో తవ్వకాలను పట్టించుకోవటం లేదన్నారు. ఐక్య పోరాటాలతోనే ప్రతిఫలం రాబట్టగలమనీ, చట్టం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో భయం పోగొట్టి వారికి ధైర్యాన్ని ఇవ్వాలనీ, ప్రజల్ని చైతన్యం చేయటంలో ప్రముఖ పాత్ర పోషించాలని సూచించారు. నియోజకవర్గంలో భూ హక్కు చట్టానికి వ్యతిరేఖంగా జరిగే ఆందోళనలకు ఈ రౌండ్ టేబుల్ సమావేశం నాంది కావాలన్నారు.

సీపీఐ రాష్ట్ర నాయకులు వెలగపూడి ఆజాద్ మాట్లాడుతూ, భూ హక్కు చట్టం ద్వారా ప్రజలు ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టబడ్డారని తెలిపారు. ప్రజానీకానికి చట్టంలో లోటుపాట్లు తెలియచేయాలనీ, గ్రామస్థాయికి తీసుకువెళ్లి ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన హక్కు మన చేతుల్లో లేదనే భావన అందరూ తెలుసుకోవాలన్నారు అనేక పోరాటాలకు నాంది పలికిన చండ్ర రాజేశ్వరరావు వికాస కేంద్రం భూహక్కు చట్టంపై కూడా పోరాటం సాగించేందుకు కార్యాచరణ ఇక్కడి నుండి రూపొందించుకోవడం మంచి పరిణామన్నారు. ప్రభుత్వం చట్టాలను వెనక్కు తీసుకొనిం ఐక్య ఉద్యమం కొనసాగాలని కోరారు. ఉద్యమాల ద్వారానే హక్కులు సాధించుకునే వీలుంటుందని భూ హక్కు చట్టాన్ని రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని పిలుపునిచ్చారు. ప్రముఖ న్యాయవాది, జనసేన నాయకులు మత్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, భూ హక్కు చట్టం ప్రజల ఆస్తులకు, జీవన మనుగడకు ఇబ్బందికరమన్నారు. చట్టం అమలైతే న్యాయ, రెవెన్యూ, రిజిస్ట్రీ అధికారాలన్నీ ఒకేచోట కేంద్రీకృతమవుతాయని తెలిపారు. ప్రజల మనుగడ, హక్కుల కోసం శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలను వేర్వేరుగా ఉంచుతూ రాజ్యాంగబద్ధంగా వ్యవస్థలను తీర్చిదిద్దటం జరిగిందనీ, రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకురావటం దురదృష్టకరమన్నారు. ప్రజల ఆస్తులు ప్రజలచేతుల్లో నుంచీ వెళ్లిపోయే ప్రమాదం నెలకొందనీ, చట్టం గురించి ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. భూ హక్కు చట్టానికి వ్యతిరేఖంగా కోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేయటం జరిగిందనీ, స్టే రాకుంటే భవిష్యత్ ఉద్యమాన్ని తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ.. జనసేన కూటమి రాబోయే ఎన్నికల్లో ఈ చట్టాన్ని ప్రాధాన్యతాంశంగా తీసుకున్నారని వివరించారు. సీపీఎం నేత శీలం నారాయణరావు మాట్లాడుతూ, బీజేపీ పాలిట రాష్ట్రాల్లో చేయలేని పని ఏపీ ప్రభుత్వం హుటాహుటిన చేస్తూ భూ హక్కు చట్టం చేసిందన్నారు. భూ హక్కులపై సమస్య ఏర్పడితే గ్రామీణ ప్రాంత రైతాంగం, సామాన్యులు హైకోర్టులో కేసు వేసుకోవాల్సిన పరిస్థితి ఈ చట్టం ద్వారా వచ్చిందనీ, ఇది చాలా దుర్మార్గమన్నారు. కార్పొరేట్ శక్తులకు భూమిని కట్టబెట్టేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. సీపీఐ సీనియర్ నేత మాలెంపాటి కాంచనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్ బాబు, ఎంఎల్ పార్టీనేత జన్ను జగన్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, రైతుసంఘాల నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, యార్లగడ్డ శ్రీనివాసరావు, వేమూరి రత్నగిరిరావు, గుత్తికొండ రాము, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, అరజా కిరణకాంత్, చోడాబత్తిన ఆదినారాయణ, న్యాయవాదులు పులి శ్రీనివాసరావు, గొరిపర్తి శ్రీనివాసరావులు ప్రసంగించగా, నేతలు ముమ్మనేని నాని, నాదెళ్ల వెంకట నరసయ్య, ఉస్మాన్ షరీఫ్, అట్లూరి వెంకటేశ్వరరావు, మేకా నరసింహారావు, మల్లుపెద్ది బోసు, మిక్కిలినేని మధు తదితరులు పాల్గొన్నారు.

బీసీలను బలిపశువుల్ని చేసిన సీఎం జగన్ : కుమార్‌రాజా

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కుతంత్రాలకు,కుట్రలకు బలైంది బి.సి.లను వారి భవిష్యత్తుని బతుకులను చిదిమేశారని వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలంతా నడుంబిగించాలని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార రాజా పిలుపు ఇచ్చారు.మంగళవారం రాత్రి వీరంకిలాకు లో జరిగిన బిసి జయహొ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ,రజక,యాదవ... మైనారిటి తదితర కులస్థులను వైకాపా నాయకులు ఏ విధంగా హింసించారో వివరించారు.చంద్రాబాబు బిసిలకు సముచిత స్థానం కల్పిస్తే జగన్ రెడ్డి కల్లబొల్లి మాటలు చెప్పి వారిని అణగతొక్కారని నిప్పులు చెరిగారు.వారికి జరిగిన నష్టం ఎవ్వరూ తీర్చలేరని కొన్ని తరాల వరకు వేధిస్తూనేఉంటుందన్నారు.ఎమ్మెల్యే కైలే తన సొంత వర్గాన్ని షాడోలు గా నియమించి పెత్తనం చెలాయిస్తున్నారని బిసిల తడఖా ఏమిటో కొద్ది రోజుల లో చూపిస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు కొనకళ్ళ జగన్నాథ రావు (బుల్లయ్య) వీరంకి గురుమూర్తి రాజులపాటి శ్రీనివాస రావు వీరంకి పరుశురాం, అంకినీడు లింగమనేని బాబు రావు గోపాల కృష్ణ, ఫ్రాన్సిస్ మైనారిటీ నాయకులు మీర్జా మాజిద్ రజా బోలెం లక్ష్మీనారాయణ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సంరక్షణ కార్యదర్శి లావణ్యకు సన్మానం

విశాలాంధ్ర-చల్లపల్లి : సచివాలయాల, మండల స్థాయి లో ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలను నిర్వహించడంలో సహాయకారిగా విశేష కృషి చేసినందుకుగాను చల్లపల్లి-1 సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి వేమూరి లావణ్యను అధికారులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆడదాం ఆంధ్ర క్రీడ పోటీలను సచివాలయ స్థాయి ఆ తరువాత మండల స్థాయి పోటీలను 26 డిసెంబర్ 2023వ తేదీ నుంచి 20 జనవరి 2024వ తేదీ వరకు 25 రోజులు పాటు ఏకధాటిగా నిర్వహించారు. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణలో ఆటగాళ్ళను ఎప్పటికప్పుడు కోఆర్డినేషన్ చేసుకోవడంలో , నిర్ణయించిన సమయానికి పోటీలు జరిగేలా చూడటంలో, క్రీడా ప్రాంగణంలో అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో, పోటీ ఫలితాల రిపోర్టులను ఎప్పటికప్పుడు అధికారులకు అందించడంలో లావణ్య విశేష కృషి చేశారని అధికారులు ప్రశంసించారు. సన్మాన కార్యక్రమంలో చల్లపల్లి ఎంపీడీవో చినరాట్నాలు, ఇ.ఒ.పి.ఆర్.డి బి.అశోక్, చల్లపల్లి కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావు, పురిటిగడ్డ, యార్లగడ్డ, మంగళాపురం పంచాయతీ కార్యదర్శిలు వరుసగా పి.రాంబాబు, హరీష్, సుబ్బారావులు, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్యామ్ సన్ బాబు, పిడిలు శ్రీలక్ష్మి, చోటి రాణి, నవీన్ కుమార్, పిఈటీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చేతివృత్తిదారులకు అన్యాయం : వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : వైసిపి ప్రభుత్వ పాలనలో చేతివృత్తుదాలు దారుణంగా నష్టపోయారని గుడివాడ టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం స్థానిక శ్రీనివాస సెంటర్లు పట్టణ స్వర్ణకారుల సంఘం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్‌బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లతో పాటు వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాం అడ్డగోలు నిబంధనలు పెట్టి, వారి అందించే ప్రోత్సాహకాలను ఎత్తివేయడంతో అనేక వృత్తులు కనుమరుగవుతున్నాయ న్నారు. టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో స్వర్ణకారులపై ఉన్న అడ్డగోలు నిబంధనలు ఎత్తేవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ అధ్యక్షుడు కోట నూకరాజు, ప్రధాన కార్యదర్శి మందనపు మోహనబ్రహ్మజీ, గోల్డ్ స్మిత్ యూనియన్ నాయకులు వేముల శ్రీను, మౌళి, దుర్గాప్రసాద్, గోపి, విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు భవిరి శంకర్నాథ్, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, టిడిపి నాయకులు సయ్యద్ మున్వర్, మహమ్మద్ రఫీ, తదితరులు, పాల్గొన్నారు.

పార్టీ టికెట్ కోసం దరఖాస్తు

విశాలాంధ్ర-పెదపారుపూడి : నేషనల్ కాంగ్రెస్ పార్టీ పామర్రు నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్ కోసం పీసీసీ సభ్యులు, పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి పెదపూడి దిలీప్ కుమార్ విజయవాడ ఆంధ్ర రత్న భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా, ఎస్ సి ఎస్టి రాష్ట్ర కన్వీనర్ గా, డిసిసి కార్యదర్శిగా, 40 సంవత్సరాలు గతంలో పార్టీ కోసం పని చేశానని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఉంటూ కేంద్ర, రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అనేక కార్యక్రమాలు చేసినట్లు ఆయన వివరించారు. ఈ సంవత్సరం జరగబోవు అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ టికెట్టు ఇస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు.

టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారం : గురుమూర్తి

విశాలాంధ్ర-గన్నవరం : బీసీలకు రాజ్యాధికారం ఇచ్చినది తెలుగుదేశం పార్టీ అని రాష్ట బిసి ప్రధాన కార్యదర్శి గురుమూర్తి అన్నారు. బుధవారం బస్ స్టాండ్ దగ్గర మాజీ సర్పంచి గూడపాటి తులసి మోహన్ స్థలంలో ఉంగుటూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఆరుమళ్ల కృష్ణ రెడ్డి అధ్యక్షతన జయహో బీసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రాష్టం లో బీసీ లకు రాజకీయం నేర్పిది దివంగత నేత మాజిముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అన్నారు. టీడీపి కి బిసిలు వెన్ను ముఖ అన్నారు.తెలుగుదేశం పార్టీలో గెలిచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పై అక్రమ కేసులు పార్టీ కార్యాలయాలపై దాడి చెన ఎమ్మెల్యేకు టికెట్ లేకుండా పోయింది అని ఎద్దేవా చేశారు. .గన్నవరం నియోజక వర్గంలో గెలిచిన పుచ్చలపల్లి సుందరయ్య,అన్నారు. గన్నవారంలో గెలిచిన ఎమ్మెల్యే కొండలు చెరువులు మట్టి ని దోచేస్తున్నారని విమర్శించారు. గన్నవరంలో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తానాని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి దొంతు చిన్న, దాసు, బచ్చూల బోసుబాబు,జనసేన పార్టీనాయకులు చలమసేట్టి రమేష్, నాలుగు మండల బీసీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఇంటర్ నేషనల్ వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్సులో విశ్వభారతి విద్యార్థి

విశాలాంధ్ర-గుడివాడ : ఇంటర్ నేషనల్ వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్సులో విశ్వభారతి విద్యార్థి మాజేటి వాగ్మిశ్రీ స్థానం సాధించడం గొప్ప విషయమని పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అన్నారు. బుధవారం స్థానిక విశ్వభారతిలో విదార్థిని అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇటీవల హైదరబాద్‌లో ఇటీవల శ్రీఅష్టలక్ష్మి దేవలయంలో కూచిపూడి కళాకారులు శివ పంచాక్షరిని ప్రదర్శించారు. అందులో తమ పాఠశాల విద్యార్థి ఈ మాజేటి వాగ్మిశ్రీ ఇంటర్ నేషనల్ వండర్‌బుక్‌లో స్థానం సాధించినట్లు గొప్ప విషయమన్నారు. అనతరం విద్యార్థిని పలువురు అభినందించారు.

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు :: విజయవాడ

ఐ.ఏ.నెం.511/2023 ఇన్ ఓ.ఎస్.నెం.191/2023

బిట్వీన్:

1. చిక్కాల రామలీల
2. కొండేటి సుగుణవతి .... వాదులు

మరియు

1. ఉండి పూర్ణచంద్రరావు మరియు 3 ఇతరులు ... ప్రతివాదులు

డి3: గాదే వెంకటరెడ్డి, తండ్రి. వెంకటరెడ్డి, హిందు, వయస్సు 60 సం.లు, గన్నవరం గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

ఈ దావాలో వాదులు పార్టీషన్ దావాను ప్రతివాదులపై దాఖలు అయివున్నది. ఓఎస్.నెం.191/2023 దావాలో 3వ ప్రతివాది మరియు ఐ.ఏ. నెం.511/2023లో 3వ రెస్పాండెంట్ అయిన గాదే వెంకట రెడ్డి గారు శ్రీ కోర్టు వారి ముందు హాజరు నిమిత్తము ది.16-02-2024 తేదీన వాయిదా అయివున్నది. సదరు తేదీన ఉదయం గం.10.30 ని.లకు 3వ ప్రతివాది / రెస్పాండెంట్ శ్రీ కోర్టు వారి యెదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీకు పరోక్షమున విచారించి పై దావాను తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపరచడమైనది.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

వాయిదా తేది: 16-02-2024

సుంకర నాగశ్రీనివాసరావు, సుంకర శిరీష, లింగాల శ్రీసాయి హర్షిత, న్యాయవాదులు
పోరంకి, విజయవాడ

పేదల గుండెల్లో చిరస్థాయిగా వట్టికొండ

విశాలాంధ్ర-వీరులపాడు: వీరులపాడు మాజీ గ్రామ సర్పంచ్‌గా ఉమ్మడి కృష్ణ జిల్లా కమ్యూనిస్ట్ నాయకునిగా అమరజీవి వట్టికొండ నాగేశ్వరావు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, అమరవీరుల ఆశయ సాధనలో పునరంకితం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ కొనియాడారు. వీరులపాడు మండలంలోని వీరులపాడు గ్రామంలో బుధవారం అమరజీవి వట్టికొండ నాగేశ్వరావు 29వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు దోనేపూడి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశాన్ని మతం పేరుతో కులం పేరుతో దేశాన్ని పాలకులు విభజిస్తున్నారని, లౌకిక వ్యవస్థ మనుగడకు మనుగడకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయనటానికి ప్రత్యక్ష సాక్ష్యం నరేంద్రమోదీ అని, సెక్యులరిజానికి తిలోదకాలు ఇచ్చి రాజ్యాంగ ధిక్కారానికి పాల్పడ్డారని, లౌకిక వ్యవస్థ మనుగడకు శరాఘాతంలా నరేంద్రమోదీ ప్రవర్తించిన తీరు ఆక్షేపణీయమని, దేశాన్ని మతం పేరుతో ఆర్ ఎస్ ఎస్ సంఘ పరివార్ శక్తులు మత ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నాయని, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ప్రధానమంత్రి స్థాయి కలిగినవారు రాజ్యాంగ విలువలను కాలరాయటం శోచనీయమని, రాష్ట్రంలో వైఎస్ జగన్ యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్నాడని, ఉద్యోగాలు లేని యువత రాష్ట్ర వెలుపలకు వలస పోతున్నారని, అభివృద్ధి కుంటుపడుతుందని రానున్నరోజులలో కమ్యూనిస్టులను ప్రజలు గెలిపించుకోవటం ద్వారా ప్రజలు చైతన్యం కావాలని అదే కామ్రేడ్ వట్టికొండ నాగేశ్వరరావుకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన అన్నారు. సీపీఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ వట్టికొండ నాగేశ్వరరావు విలువలు కలిగిన కమ్యూనిస్టని, నీతి నిబద్ధతలకు మారుపేరని, వారి జీవితం భావితరాలకు ఆదర్శమని సీపీఐ నందిగామ నియోజకవర్గ సమితి తరుపున ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సభకు సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గుల్ మహ్మద్ అధ్యక్షత వహించారు. ఈ సభలో సీపీఎం నాయకులు వి పార్థసారథి, చాట్ల రవి ప్రసంగించారు. తొలుత వట్టికొండ నాగేశ్వరరావు, బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావు విగ్రహాలకు దోనేపూడి శంకర్, ప్రజానాట్య మండలి రాష్ట్ర కోశాధికారి ఆర్.పిచ్చయ్య, చుండూరు సుబ్బారావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 29వ వర్ధంతి సందర్భంగా మంగళ, బుధవారాలలో నిర్వహించిన వాలీబాల్ టోర్నీలో గెలుపొందిన విజేతలకు దోనెపూడి శంకర్ బహుమతి ప్రధానం చేశారు. అనంతరం ప్రదర్శనగా గ్రామ వీధుల్లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు చేశారు. ఈ ప్రదర్శనలో సీనియర్ నాయకులు వట్టికొండ చంద్రమోహన్, నందిగామ పట్టణ కార్యదర్శి షేక్ మౌలాలి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి చామంతి, మండల కార్యదర్శి మన్నె హనుమంతరావు, ఏఐటీయూసీ నియోజక వర్గ కన్వీనర్ వీరయ్య, వీరులపాడు ఎంపీటీసీ ప్రకాశరావు, నందిగామ శాఖ కార్యదర్శి నరసింహరావు, మండల రైతు సంఘం నాయకులు వాసిరెడ్డి రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ పొందుగుల వెంకట్రావు, సుంకర నరసింహారావు, సుభానీ, గుల్ మహ్మద్, వాసిరెడ్డి రాము, సర్దార్ సాహెబ్, షేక్ హుస్సేన్ సాహెబ్ సిపిఎం నాయకులు వి పార్థసారథి, కోడూరు పిచ్చేశ్వరరావు, చాట్లరవి తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి కళాకారులు ఆర్ పిచ్చయ్య, వీర్రాజులు విప్లవగీతాలు ఆలపించారు.

ప్రజా వ్యతిరేక భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయండి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ : నూతనంగా వస్తున్న భూ హక్కు చట్టం అమలులోకి వస్తే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు నష్ట పోయే ప్రమాదం ఉందని వైసీపీ ప్రభుత్వం తుగ్లక్ తరహా పాలనలా సాగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఎద్దేవా చేశారు. తక్షణమే భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "ఏ పి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ - 2022" ను రద్దు చేయాలని కోరుతూ బెజవాడ బార్ అసోసియేషన్ చేపట్టిన దీక్షలలో బుధవారం ఉదయం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. మాజీమంత్రులు నెట్టెం రఘురాం, దేవినేని ఉమామహేశ్వరావులు మాట్లాడుతూ కొత్త చట్టాన్ని తెలుగుదేశం, జనసేన అధికారంలోకి రాగానే రద్దుచేస్తాం చెప్పారు. నూతన భూ చట్ట కాపీలను చించేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్, టీడీపీ నాయకులు బోండా ఉమామహేశ్వరరావు, బుద్ధా వెంకన్న ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి చలసాని అజయ్ కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు కే వి పరమేశ్వరరావు బోసు జయమ్మ, బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేబీ సుందర్, ప్రధాన కార్యదర్శి జన్ను శ్రీధర్, ఉపాధ్యక్షులు పుప్పాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఎన్టీఆర్ జిల్లా

సెర్ప్ జేఏసీ ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ మద్ధతు

విశాలాంధ్ర-విజయవాడ : సెర్ప్ జేఏసీ ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు సంఘీభావం తెలిపారు. స్థానిక గొల్లపూడి డీఆరడీఏ కార్యాలయం ఎదుట తొమ్మిది రోజులుగా దీక్షలు చేస్తున్న సందర్భంగా బుధవారం ఆ దీక్షల్లో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఓబులేసు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో సెర్ప్ ఉద్యోగులు మొత్తం గత 23 సంవత్సరాల నుండి మహిళల సాధికారత కోసం, వారి సుస్థిర జీవనోపాదుల కోసం ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని చెప్పారు. తమ కష్టాన్ని గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరటం న్యాయ సమ్మతం అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'నవరత్నాలు' అమలులో ఎంతో కీలకంగా పనిచేస్తున్నారో గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయ నియామకాల్లో అప్రెంటీస్ వ్యవస్థ తగదు : ఎస్టీయూ

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: ఉపాధ్యాయ నియామకాల్లో గౌరవ వేతనంతో కూడిన అప్రెంటిస్ వ్యవస్థను రాష్ట్ర కేబినెట్ ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్న అప్రెంటిస్ వ్యవస్థ రద్దును తిరిగి ప్రవేశపెట్టడంపై రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.సాయి శ్రీనివాస్, హెచ్.తిమ్మన్న ఖండించారు. ఈ మేరకు బుధవారం ఎస్టీయూ నేతలు ఒక ప్రకటన విడుదల చేశారు. దీని ప్రభావం రాబోయే సాధారణ ఎన్నికల్లో చూపించడానికి ఉపాధ్యాయులు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. 1983 నుంచి స్పెషల్ టీచర్లుగా రూ. 398కు మొదల్కైన అప్రెంటిస్ వ్యవస్థ 2011 వరకు కొనసాగిందని, అలాంటి వ్యవస్థను 2011లో ఆమరణ నిరాహార దీక్షలు చేసి ఉద్యమాలు చేసి రద్దు చేయించగలిగామని గుర్తు చేశారు. అలాంటి దుర్మార్గమైన వ్యవస్థను గౌరవ వేతనం పేరుతో 2024 డీఎస్సీ నియామకాల్లో ప్రవేశపెడుతున్నట్లు కేబినెట్ ఆమోదం తెలియజేయడాన్ని తప్పుపట్టారు. తక్షణమే కేబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని పూర్తి స్థాయి వేతనంతో కూడిన డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్య సిలబస్ మరియు కరికులం విషయంలో అశాస్త్రీయంగా నిలకడ లేకుండా కొంతకాలం కేంద్ర సిలబస్ అని, ఇంకొంతకాలం బైజూస్ అని, ఇటీవల కాలంలో ఐబి (ఇంటర్నేషనల్ బేకాలారియట్) అని రకరకాలుగా విద్యార్థులను అయోమయానికి గురి చేస్తుందని, వీటన్నింటినీ రద్దుచేసి రాష్ట్ర సిలబస్‌ను ప్రవేశపెట్టి ప్రతి పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు ఉండే విధంగా విద్యా విధానం కొనసాగించాలని, జాతీయ విద్యా విధానం 2020ను సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాబోయే సాధారణ ఎన్నికలలో ఈ ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు.

ఈవీఎం, వీవీప్యాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈవీఎం, వీవీప్యాట్స్ గోదాము భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్థానిక గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్స్ గోదామును కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదులు, అధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీప్యాట్స్ భద్రతకు చేసిన కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుపై ఎన్నికలు, రెవిన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి నెలా ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనఖీ సమగ్ర నివేదికను అందజేయాలన్నారు. గోదాము భద్రత పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్, టీడీపీ, బీజేపీ, ఆప్, బీఎస్పీ, ఐఎన్‌సీ పార్టీ ప్రతినిదులు పాల్గొన్నారు.

రోడ్డుభద్రతపై అవగాహన పెంచుకోవాలి : ఈశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): దేశ ప్రగతిలో మానవవనరుల పాత్ర కీలకమని, రహదారి ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోకుండా ఉండాలంటే పౌరసమాజంలో రోడ్డుభద్రతపై తగిన అవగాహన పెంపొందాలని ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు అన్నారు. ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 35వ జాతీయ రోడ్డుభద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం విజయవాడలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన రహదారి భద్రతా వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డుభద్రతా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కమీషనర్ ఎం.పురేంద్ర, కృష్ణలంక పోలీసు సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎ. మురళీకృష్ణ, వీరు మాట్లాడుతూ ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ తన మోడల్ డ్రైవింగ్ స్కూలు ద్వారా శాస్త్రీయంగా డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాజ వెంకటసత్య చలపతిరావు, కుచ్చర్లపాటి సత్యనారాయణరాజు, కార్యదర్శులు చెన్నుపాటి వినయ్, రావి శరత్ బాబు, కోశాధికారి పొట్లూరి చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

గుణదలమాత 'శతాబ్ది' ఉత్సవాల నవదిన ప్రార్థనలు ప్రారంభం

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : దక్షిణ భారతదేశంలో రెండో అతిపెద్ద కతోలిక పుణ్యక్షేత్రంగా ఘనతకెక్కిన గుణదల (లూర్దు) మాత నూరు వసంతాల మహోత్సవ నవదిన ప్రార్ధనలు బుధవారం సాయంత్రం కనులపండుగగా ప్రారంభ మయ్యాయి. విజయవాడ కతోలిక పీఠం మోస్ట్. రెవ. బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, మోన్సిన్యోర్ రెవ. ఫా. మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ రెవ. ఫా. మేశపాం గాబ్రియేలు, పుణ్యక్షేత్రం రెక్టర్ రెవ. యేలేటి విలియం జయరాజు స్వామి, సోషల్ సర్వీస్ సెంటర్ రెవ. ఫా. తోట సునీల్ రాజు, డయోసిస్కు చెందిన గురువులు లూరు (గుణదల మాత 100 వసంతాల పతాకాన్ని వైభవంగా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా బిషప్ జోసఫ్ రాజారావు అశేష భక్తకోటికి సందేశమిస్తూ శ్రీసభలో మరియతల్లికి ప్రత్యేకస్థానం, గౌరవం, గుర్తింపు ఇవ్వబడిందని అన్నారు. దేవునితల్లి అయిన మరియమాతను ఆశ్రయిస్తే భక్తుల కోర్కెలు నెరవేరుతాయని చెప్పారు. దేవుని రక్షణ ప్రణాళికలో మరియమాత పాత్ర గొప్పదని భక్తులకు వివరించారు. మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ ఈ మారు వసంతాల మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండియా, నేపాల్ అపోస్తోలిక (పోప్) రాయబారి మహా ఘన. లియోపాల్డె జిరెల్లి, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పీఠాధిపతులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోన్సిన్యోర్ మువ్వల ప్రసాద్, ఛాన్సలర్ ఫా. బి.ఆనంద్, రెక్టర్ యేలేటి విలయం జయరాజు స్వామి, డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, ఎస్ఎస్ సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్రాజు, ఫా.పి.కె. జోసఫ్, ఫా. పసల తోమస్, ఫా. జాన్ పీటర్ పాల్గొన్నారు.

పార్టీల మ్యానిఫెస్టోల్లో వృద్ధుల సమస్యలు చేర్చాలి

విశాలాంధ్ర-విజయవాడ : సమాజంలో భాగంగా ఉండి, ఎన్నికల్లో ఓట్లను సైతం ప్రభావితం చేస్తున్న వృద్ధుల సమస్యలు పరిష్కారంలో పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి అవలభిస్తూ ఉన్నారని త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల సందర్భంలో నైనా రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలో వృద్ధుల సమస్యలు పొందుపరచాలని ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు బుధవారం స్థానిక బందరు లాకులు వద్ద ఉన్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వెంపరాల నారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి కే రామ చంద్రరావు మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో పొందు పర్చే అంశాలు టీడీపీ, వామపక్షాలు, కాంగ్రెస్, వైసీపీ, జనసేన తదితర రాజకీయ పార్టీల అగ్రనాయకులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. సంఘం రాష్ట్ర సంయుక్త అధ్యక్షులు మోతుకూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేమూరు బాబురావు ప్రతినిధులు డి.సాంబ శివరావు, బి. కైలాసనాథ్, యూవీ సాగర్, వేల్చూరి రాంబాబు పాల్గొన్నారు.

ప్రజలకు ముఖం చూపలేకపోతున్నాం... అధికార నేతల ఆవేదన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఇచ్చిన హామీ అమలులో విఫలమయ్యామని, ప్రజలకు ముఖం ఎలా చూపాలంటూ పలువురు అధికార వైసీపీ మండలపరిషత్తు సభ్యులు అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. విస్సన్నపేట మండలపరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గృహనిర్మాణశాఖ అంశం చర్చకు వచ్చిన సందర్భంలో ఈ వ్యాఖ్యలు వచ్చాయి. తొలుత పుత్రేల-1 సభ్యుడు నాగేశ్వరరావు గృహనిర్మాణానికి సంబంధించి ఎందరికి ఏ మేరకు బిల్లులు ఇచ్చారో తెలపాలంటూ అధికారులను కోరారు. ఆయనతోపాటు మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు గాజుల శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యుడు షేక్ జాఫర్‌బాబా సైతం ఇదే సమస్యపై తమ గళం విప్పారు. తమ ప్రాంతంలోని పలువురు లబ్ధిదారులు అర్జీలు పెట్టుకున్నారని, ఇళ్లు నిర్మించుకోండి, బిల్లులు జమ అవుతాయని హామీ ఇవ్వటంతో అప్పులు చేసి ఇళ్లు కట్టుకున్నారని పేర్కొన్నారు. ఎవరికీ ఒక్క రూపాయి బిల్లు కూడా చెల్లించకపోవటంతో వారు తమను నిలదీసే పరిస్థితి ఎదురవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేగా ఏపీఓ అనూరాధ మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరంలో 90శాతం మేర పూర్తి చేశామని, ఈ ఏడాది ఇంకుడుగుంతల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వనున్నామని పేర్కొన్నారు. ప్రతి సమావేశానికి క్రమంగా హాజరయ్యే స్థానిక ఎమ్మెల్యే కె.రక్షణనిధితో సహా పలువురు సభ్యులు సమావేశానికి గైర్హాజరయ్యారు. ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ సమావేశాన్ని పర్యవేక్షించగా, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

అందుబాటులో కోర్బివాక్స్ వ్యాక్సిన్-డీఎంహెచ్‌వో

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలోని అన్ని గ్రామ, పట్టణ ప్రాంతాల్లో కోర్బివాక్స్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచి నట్లు జిల్లా వైద్య ఆరోగ్యాశాఖాధికారి డాక్టర్ ఎం.సుహాసిన బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 12 ఏళ్లు నిండి ఏ వ్యాక్సిన్ తీసుకోని వారు కోర్బివాక్స్ వేక్సిన్ తీసుకోవాలని తెలిపారు.

PASSPORT MISSING

I , MALLADI MURALI, S/o. Krishna Murthy, residing at D.No.28-79, Near Sai Baba Temple, Maddu Tirupathi Rao Nagar, Yanamalakuduru, Vijayawada-520007, A.P. I lost my Original Indian Passport no.S6227044, Date of Issue 30-07-2018 Date of expiry: 29-07-2028, Place of Issue: Vijayawada. I realized that my Passport was missing on 31st January 2024 at Yanamalakuduru Centre, Vijayawada. I have conducted a through search at my residence and other relevant places, but unfortunately, I have been unable to locate it.

ఏఎన్ఆర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి : సాయికుమార్

విశాలాంధ్ర-గుడివాడ : ఏ.ఎన్.ఆర్ కళాశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఏ.ఎన్.ఆర్ కళాశాలలో ఈ నెల30వ తేదిన విద్యార్థులపై నాన్-టీచింగ్ స్టాఫ్ జులుం చేస్తున్నరని తెలుసుకుని వెంటనే స్పందించిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)నాయకులు బుధవారం కళాశాల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి మందగళ్ల సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కట్టిన ఫీ రసీదు పై వివరణ అడిగిన విద్యార్థిలపై బూతులు తిడుతూ కొట్టేందుకు వచ్చిన నాన్ టీచింగ్ స్టాఫ్ రామకృష్ణపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న ఏ.ఎస్.ఆర్.కళాశాల ప్రైవేట్ పరం అయినప్పటి నుండి కార్పొరేట్ కాలేజ్‌ను తలపించేలా యాజమాన్యం విద్యార్థుల నుండి వేల రూపాయి వసూలు చేస్తూ రసీదు ఇవ్వకుండ మోసం చేస్తునరన్నారు. యూనివర్సిటీ ఫీజులు అని చెప్తూ పలు రకాల రసీదులు ఇస్తున్నారు, పశ్నించిన విద్యార్థులను తిడుతూ,కొట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. కళాశాల యాజమాన్యం చేస్తున్న తప్పులను సరిదిద్దుకోపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జగదీష్, సాదిక్, యోగేశ్వరరావు, కళాశాల విద్యార్థులు ఎం.కళ్యాణ్‌బాబు, ఎం.సూర్య, సుజిత్‌బాబు, రామ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకులు చినఅప్పలస్వామి మృతి

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ 59వ డివిజన్ సీనియర్ నాయకులు తాళ్లూరి చిన అప్పల స్వామి బుధవారం పటేల్ నగర్‌లోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. 40 సంవత్సరాలుగా ఆయన కమ్యూనిస్టు పార్టీలో పని చేశారు. ఆయన కుటుంబ సభ్యులు కూడా ప్రస్తుతం పార్టీలో ఉన్నారు. సమాచారం తెలుసుకున్న డివిజన్ ఇన్‌చార్జ్ కేవీ భాస్కరావు, డివిజన్ నాయకులు కంది ఆదినారాయణ చినఅప్పలస్వామి మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.

CHANGE OF NAME

I, Madala Thirupath Rao (Old Name), S/o. Madala Venkateswarulu, R/O- D.No:76-16-20/4,Urmila Nagar Main Road, Bhavanipuram, Vijayawada,NTR Dt.,A.P. I Changed my name to **Madala Thirupathi Rao** (New Name) Hence forth I will be known as **MADALA THIRUPATHI RAO**

పీఏసీఎస్ మాజీ కార్యదర్శి ఇనగంటి మృతి

విశాలాంధ్ర-గంపలగూడెం: మండలంలోని పెద్దకొమ్మెర గ్రామంలో ఇనగంటి వెంకటేశ్వరరావు ఆరోగ్యంతో బుధవారం మరణించారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లో పిఏ సి ఎస్(సహకార సొసైటీ) సత్యాల పాడులో పనిచేశారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులు, మంచికి మారుపేరు అయిన వ్యక్తి చనిపోవడంతో, తెలుగుదేశం పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించడానికి భారీగా అభిమానులు గ్రామానికి వస్తున్నారు.

రైల్వేస్టేషన్‌లో గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వేస్టేషన్‌లో తనిఖిలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి నుండి గంజాయి స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు జిఆర్‌పి సిఐ పి.శ్రీనివాస్, ఆర్.పి.ఎఫ్ సీఐ టి.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ బుధవారం ఆర్పీఎఫ్ ఎస్ఐ మకట్‌లాల్ నాయక్,జి.ఆర్.పి ఎస్ఐ ఖాదర్ హుస్సేన్ నేతృత్వంలో ప్రత్యేక టీం రైల్వేస్టేషన్‌లో తనిఖిలు చేస్తుండగా 8వ నెంబర్ పాట్‌ఫామ్ వద్ద ఒడిస్సాకు చెందిన రంజాన్ ముని(38) అనే వ్యక్తి అనుమానస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకుని బ్యాగ్‌లను తనిఖి చేయగా 10 కేజీల గంజాయి లభించింది. తమిళనాడుకు తరలిస్తున్నట్లు విచారణలో తెలిపాడు. నిందితుడిపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు.

రైలులో మద్యం పట్టివేత



రైళ్లల్లో తనిఖిలు నిర్వహిస్తుండగా ఒక రైలులో దాదాపు రూ.2,56.500 విలువగ మద్యం సీసాలను స్వాధీనం చేసుకునట్లు జిఆర్‌పి సిఐ పి.శ్రీనివాస్,ఆర్.పి.ఎఫ్ సీఐ టి.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆర్పీఎఫ్ ఎస్ఐ మకట్‌లాల్ నాయక్,జి.ఆర్.పి ఎస్ఐ ఖాదర్ హుస్సేన్ నేతృత్వంలో ప్రత్యేక టీం రైల్వేస్టేషన్‌లో తనిఖిలు చేస్తుండగా 6వ నెంబర్ పాట్‌ఫామ్‌పైకి వచ్చిన రైలు నెంబర్12642 తిరుక్కురల్ ఎక్స్‌ప్రెస్‌లో బి-3 కోచ్ బెర్త్ నెంబర్ 63,72 సీట్ల కింత 6 బ్యాగులు ఉన్నాయి వాటిని తెరిచి చూడగా ఒల్డ్ మొనక త్రిబుల్ ఎక్స్ రమ్ 285 ప్లాస్టిక్ బాటిల్స్ లభించాయి. ప్రయాణికులను విచారణ చేయగా ఎవరు అవి తమకు చెందినవి కాదు అని చేప్పటంతో తాము స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ యాక్ట్‌గా కేసు నమోదు చేశామన్నారు. వాటి విలువ రూ.2.56.500 ఉంటాయన్నారు.

విజయవాడ ఆకాశవాణి ప్రోగ్రాం హెడ్ గా బి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : విజయవాడ ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం అధిపతిగా బి వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండి యా రేడియో విజయవాడ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సోమేశ్వరరావు మాట్లాడుతూ 75 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో అపార అనుభవం కలిగిన బి వెంకటేశ్వర్లు లాంటివారు కార్యక్రమాధిపతిగా బాధ్యతలు స్వీకరించటం శుభ పరిణామన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుంచి జాతీయస్థాయిలో గుర్తింపు పొందే కార్యక్రమాలు చేపడతారని ఆకాంక్షించారు.

కాలనీ కాదు.. ఊరే- సామినేని

విశాలాంధ్ర-వత్సవాయి : అర్హత గల ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృఢ సంకల్పంతో రాష్ట్రంలో కాలనీలు కాదు.. ఏకంగా ఊళ్లకు ఊళ్లే రూపుదిద్దుకుంటున్నాయి అని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను మండలంలోని మండలం దబ్బాకుపల్లి గ్రామం లో రైతు భరోసా కేంద్రం, సచివాలయం, గోదాములను ప్రారంభోత్సవం చేశారు.... అదేవిధంగా జగనన్న కాలనీ నందు సయ్యద్ ఖాసీం బాబు, గుర్రం శ్రీనివాసరావు, భట్టు వెంకటేశ్వర్లు, నూకల తిరుపతి రావు ల గృహాలను గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

టిక్కెట్ చెకింగ్ మెగా డ్రైవ్‌లో రూ.26.27 లక్షల జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్ వ్యాప్తంగా రెండు రోజుల పాటు మెగా టికెట్ చెకింగ్ డ్రైవ్ నిర్వహిగా అక్రమ ప్రయాణాలపై 3,916 కేసులు నమోదు చేసి వారి నుండి రూ.26.27లక్షల గరిష్ట జరిమానా విధించటం జరిగిందని డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ రాంబాబు వావిలపల్లి తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా దాదాపు ఈనెల 29,30 తేదీలలో 135 మంది టిక్కెట్ తనిఖి సిబ్బందితో చేపట్టామన్నారు. ఈ తనిఖిలలో అక్రమ ప్రయాణాలపై 3,484 కేసులు నమోదు చేయడం ద్వారా ఒకే రోజులో రూ.24.5 లక్షల జరిమానా విధించామన్నారు. విజయవాడ డివిజన్‌లో నమోదైన అత్యధిక పెనాల్టీ ఇది అన్నారు.డివిజన్‌లోని అన్ని విభాగాల్లో బృందాలుగా ఏర్పడి మొత్తం 98 రైళ్లను తనిఖీ చేశామన్నారు. ఈ మెగా డ్రైవ్‌లో స్క్వాడ్ టీటీఈలు,స్టేషన్ సిబ్బంది, కొత్తగా రిక్రూట్ అయిన ప్రో-కమర్షియల్ క్లర్క్/టికెట్ కలెక్టర్ రెండు స్లాట్‌లుగా ఏర్పడి ఈ తనిఖీలు నిర్వహించారు. టికెట్ లేని, సక్రమంగా ప్రయాణించని, బుక్ చేయని లగేజీని అరికట్టడంతోపాటు సాధారణ నేరస్తుల్లో నైతిక భయాన్ని కలిగించడమే టికెట్ చెకింగ్ డ్రైవ్ లక్ష్యం అని సీనియర్ డీసీఎం తెలిపారు

నోటీసు

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, మైలవరం

EA No : 69/2018 in OS 1523/2008

బిట్వీన్

మాదాల కృష్ణారావు - డిక్రిమెంట్ హోల్డర్

మరియు

కోట మోహనరావు (డైడ్) మరియు ఇతరులు - జడ్జిమెంట్ డెటార్స్

పంచమర్తి నాగేంద్రమ్మ, తండ్రి లేటు కోట మోహనరావు, హిందు, 52 సం॥లు, గొల్లపూడి గ్రామం, విజయవాడ రూరల్. - 4వ జడ్జిమెంట్ డెటార్స్

పై కోర్టులో మీయొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 26-2-2024వ వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10.30ని.లకు పై కోర్టునందు మీరుగానీ, మీ తరపున న్యాయవాది గారుగాని హాజరై మీయొక్క సమాధానం తెలుపగలరు. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

॥పై కోర్టు ఆర్డర్॥

వాయిదా : 26-2-2024

వి.టి. కిషోర్, న్యాయవాది, డోర్ నెం. 14-76, మైలవరం, ఎన్‌టిఆర్ జిల్లా - 521230 సెల్ : 9948084821

మైలవరం, తేది : 30-1-2024

దావా నోటీసు

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, మైలవరం

OS No : 137/2022

బిట్వీన్

బొప్పన చిన వెంకటేశ్వరరావు - వాది

మరియు

కర్నాటి వెంకయ్య, తండ్రి లేటు వీరయ్య, హిందు, 75 సం॥లు, గవర్నమెంటు ప్రెస్ వెనుక, ముత్యాలంపాడు, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా. - ప్రతివాది

పై నెంబరు దావాలో మీయొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 27-2-2024కి వాయిదా వేసినారు. వాయిదా రోజు ఉదయం 10.30ని.లకు పై కోర్టునందు మీరుగానీ, మీ తరపున న్యాయవాది గారుగాని హాజరై మీయొక్క సమాధానం తెలుపగలరు. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

॥పై కోర్టు ఆర్డర్॥

వాయిదా : 27-2-2024

వి.టి. కిషోర్, న్యాయవాది, డోర్ నెం. 14-76, మైలవరం, ఎన్‌టిఆర్ జిల్లా - 521230 సెల్ : 9948084821

మైలవరం, తేది : 30-1-2024

ప్రజలపై కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండలం గండేపల్లి,గొట్టుముక్కల, పెండ్యాల గ్రామాల్లో "గడపగడపకు- మన ప్రభుత్వం" కార్యక్రమం పూర్తి అవడంతో స్థానిక ప్రజాప్రతినిధులు - అధికారులతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ప్రజలపై బాధ్యత, జవాబుదారితనంతో "గడపగడపకు" వెళ్తున్నాం. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ మలక్ బషీర్, గుదే అక్కరావు, శ్రీనివాస రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆటో కిందపడి బాలుడు మృతి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ మండలంలో విషాదం చోటుచేసుకుంది. తండ్రి ఆటో కిందపడి నాలుగేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మోటూరు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఆటో నడుపుతూ జీవనం సాగించే పరిగంజి మురలీకృష్ణ ఇంటి వద్ద ఆటో పార్క్ చేస్తున్న క్రమంలో రివర్స్ చేస్తుండగా, ఇంటి ముందు ఆడుకుంటూ ఉన్న బాలుడు రిషిక్ (4)ప్రమాదవశాత్తు ఆటో వెనక టైర్ కింద పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. బాలుడిని హుటాహుటిన గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే రిషిక్ మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బాలుడి మరణ వార్త విన్న కుటుంబసభ్యులు శోక సముద్రంలో మునిగిపోయి, మోటూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఎమ్మెల్యే కొడాలి నానిని కలసిన అసిస్టెంటు కమిషనర్ కృష్ణారావు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ పురపాలక సంఘ అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కృష్ణారావు బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)ను స్థానిక రాజేంద్రనగర్‌లోని నాని స్వగృహంలో మార్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యులు కావాలన్నారు.

pnb Housing Finance Limited

రిజిస్టర్డ్ ఆఫీస్ : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ - 110001

పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 4వ అంతస్తు, హార్లే డేవిడ్‌సన్ షోరూమ్ పైన, రోడ్ నం.2, బంజారాహిల్స్ హైదరాబాద్-500034

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క చాప్టర్ -3 యొక్క సెక్షన్ 13(2), [illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 కింద నోటీస్

[illegible]

క్ర. సం.	బ్రాంచ్	లోన్ ఎక్కౌంట్ సంఖ్య(లు)	రుణగ్రహీత & సహ-రుణగ్రహీతపేరు/చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు తేదీ నాటికి మొత్తం బకాయి
1		HOU/HYD/0617/394374	"శ్రీ నరేంద్ర కుమార్ కోలా, తండ్రి శివశంకర్ ప్రసాద్ కోలా, [illegible] సింగపూర్- 049514, (narendrakumarkola@gmail.com) [illegible] 1 - 67/2, దాసరహళ్లి, [illegible] బెంగుళూరు-560024."	18-01-2024	09-01-2024 నాటికి రూ. 30,42,751 (ముప్పై లక్షల నలభైరెండు వేల ఏడు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే)

[illegible]

తేదీ: 01/02/2024, ప్రదేశము : ఆంధ్రప్రదేశ్ — సం/-(అధీకృత అధికారి),పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

పశ్చిమ సీటు జలీల్‌ఖాన్‌కు కేటాయించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా జలీల్‌ఖాన్‌కు సీటు కేటాయించాలని ముస్లీం టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడ పంజా సెంటర్‌లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లీం టీడీపీ నాయకులు సలీం, తాజుద్దీన్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం సీటు ముస్లీం మైనారిటీలకు కేటాయించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ముస్లీంలకు దుల్హన్ పథకం కింద రూ.50వేలు ఉన్నది లక్షరూపాయాలు చేస్తామని వాగ్దానం చేశారని ముఖ్యమంత్రి అయిన తరువాత ముస్లీంకు అన్యాయం చేశారని అన్నారు. దాదాపు నియోజకవర్గంలో 50వేలకు పైగా ఓట్లు ఉన్నాయని అన్నారు. జనసేన, టీడీపీ పొత్తులో భాగంగా పశ్చిమ సీటు జలీల్‌ఖాన్‌కు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లీం టీడీపీ నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

కాపు కళ్యాణ మండపానికి స్థలం కేటాయింపు

- సహకరించినవారికి నేతల కృతజ్ఞతలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కాపు కళ్యాణ మండపానికి స్థలం కేటాయింపుకు సహకరించిన వారికి వైసీపీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం విజయవాడ కొత్తపేటలో ఓ కళ్యాణ వేదికలో వైసీపీ కార్పొరేటర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగదా కార్పొరేటర్లు మహాదేవ్ అప్పాజీ, యలకల చలపతిరావు, మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధరి లవణ్య, అత్తలూరి ఆదిలక్ష్మిలు మాట్లాడుతూ కాపు కళ్యాణ మండపం కోసం స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పెట్టిన ప్రతిపానను కౌన్సిల్ ఆమోదిస్తూ 480 గజాల స్థలాన్ని భవానీపురంలో కేటాయించడం జరిగిందన్నారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కాపుల కోసం కళ్యాణ మండపం నిర్మాణం అనేది ఏమాత్రం జరగలేదన్నారు. గతంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు హామి ఇచ్చిన విధంగా నేడు కాపులకు కళ్యాణ మండపం కేటాయించడం సంతోషకరంగా ఉందన్నారు. 42వ డివిజన్‌లోని వైఎస్సార్ పార్క్ సమీపంలోని 480 గజాల స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని నాని, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ ఇన్‌ఛార్జ్ షేక్.ఆసీఫ్, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ ఆడపా శేషు, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవతు శైలజారెడ్డి, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, సహకరించిన కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాపు కళ్యాణ మండపం నిర్మాణం చేసేందుకు తామంతా కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో కాపు సంఘం నాయకులు ఆకుల శ్రీనివాస్, ఎస్వీఆర్ రంగారావు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు మైలవరపు దుర్గారావు, నవ్యాంధ్ర కాపు సంఘం వ్యవస్థాపకులు కోన హేమసుందర్‌రావు, వద్దని మాధవరావు, పాత శివాలయం ఛైర్మన్ బొమ్ము మధు, సింహాచలం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కూరకుల నాగ, పాత శివాలయం మాజీ ఛైర్మన్ పదిలం రాజశేఖర్, సత్రం మాజీ ఛైర్మన్ వాసా బాబు, వద్దూరి యశోధర, ముక్క రమణ, అల్లం పూర్ణ, దంగేటి పెద్ద కొండ, రమేష్ తదితర కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

శివ్ నాడార్ యూనివర్సిటీ ప్రవేశాలకు నోటిఫికేషన్

విశాలాంధ్ర-విజయవాడ: శివ్ నాడార్ యూనివర్సిటీ, చెన్నై అండర్ గ్రాడ్యుయేట్ కార్యక్రమానికి 2024-25 సంవత్సరానికి ప్రవేశాలను తెరిచింది. చేరబోయే అభ్యర్థులందరికీ చేరిక, సౌకర్యాన్ని పెంపొందించడానికి విశ్వవిద్యాలయం శివ్ నాడార్ యూనివర్శిటీ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (ఎస్ఎన్‌యూసీఈఈ) 2024ని కలిగి ఉంది. ఈ కంప్యూటర్ ఆధారిత ఆఫ్‌లైన్ పరీక్ష ప్రపంచమంతటా అందుబాటులో ఉంటుంది. అది విద్యార్థులకి పరీక్ష కోసం వారికి నచ్చిన స్థానిక కేంద్రాన్ని ఎంచుకోవడానికి అవకాశాన్ని అందిస్తుంది. అతర్జాతీయ విద్యార్థులను ఆకట్టుకోవడానికి యూనివర్సిటీ దుబాయిలో ఒక పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. 90 సంవత్సరాల తర్వాత (1928లో అన్నామలై యూనివర్శిటీ చట్టం నుండి) తమిళనాడులో 2018 ఆమోదించిన తర్వాత శాసనం చేయబడిన మొదటి రాష్ట్ర-ప్రైవేట్ విశ్వవిద్యాలయం శివ్ నాడార్ విశ్వవిద్యాలయం చెన్నై ఈ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, వాణిజ్యం, ఆర్థిక శాస్త్రాలను కలిగి ఉన్న ఆరు ప్రత్యేక యూజీ కార్యక్రమాలను అందిస్తుంది.

ఐదేళ్లలో ఐదు రెట్ల పరిశ్రమ వృద్ధిని నమోదు చేసిన జె.ఎస్.డబ్ల్యు పెయింట్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ పర్యావరణ అనుకూల పెయింట్స్ కంపెనీ జె.ఎస్.డబ్ల్యు పెయింట్స్, ఐదేళ్ల క్రితం కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుండి వ్యాపారంలో పరిశ్రమ వృద్ధి కంటే ఐదు రెట్లు అధిక వృద్ధిని నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం 2022లో రూ. 1,000 కోట్లు దాటిన తర్వాత, జె.ఎస్.డబ్ల్యు పెయింట్స్ ఇప్పుడు 15 నెలల్లో రూ. 2,000 కోట్లు రన్-రేట్‌ను తాకింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 9 నెలల్లోపే రూ. 1,500 కోట్ల మార్కును అధిగమించి, మరింత తక్కువ వ్యవధిలో తన తదుపరి రూ. 1,000 కోట్ల ఆదాయాన్ని సాధించగలమన్న విశ్వాసంతో కంపెనీ ఉంది.

నాలుగు రాష్ట్రాల్లోని 62 కొత్త మార్కెట్లలో ఐకియా డోర్‌స్టెప్ డెలివరీ సేవలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన స్వీడిష్ ఓమ్నిచానెల్ గృహపకరణాల రిటైలర్ ఐకియా, తమ ఈ-కామర్స్ డెలివరీలను మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లో వేల సంఖ్యలో పిన్ కోడ్‌లకు ప్రారంభించినట్లు వెల్లడించింది. ఐకియా స్టోర్‌ల వద్ద షాపింగ్ చేయడానికి సమీపంలోని నగరాలు, పట్టణాల నుండి వస్తోన్న వేలాది మంది కస్టమర్‌ల ఉత్సాహం, డిమాండ్, సందర్శనలను చూస్తూనే ఉన్నందున ఈ సేవల విస్తరణ జరిగింది. కస్టమర్‌లు ఐకియా యాప్‌ని ఉపయోగించి తమకు ఇష్టమైన ఉత్పత్తులను కొనుగోలు చేయవచ్చు.

మొదటి వార్షికోత్సవం జరుపుకున్న ఒప్పో ఇండియా-నీతి ఆయోగ్ పిపిపి-మోడల్ ఏటీఎల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఒప్పో ఇండియా, నీతి ఆయోగ్ భాగస్వామ్యంలోని అటల్ ఇన్నోవేషన్ మిషన్‌తో కలిసి, త్రిసూర్ జిల్లా కురియాచిరాలోని సెయింట్ పాల్స్ సీఈహెచ్ఎస్ఎస్ పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్ ఏటీఎల్ ద్వారా ఒక ఏడాదిలో చేరుకున్న మైలురాయిని గుర్తుచేసుకునేందుకు గ్రాండ్ స్టూడెంట్ ఇన్నోవేషన్ షోకేస్‌ను నిర్వహించింది. సెయింట్ పాల్స్, సమీపంలోని సముదాయాల్లోని పాఠశాలల విద్యార్థులు గత ఏడాదిలో అభివృద్ధి చేసిన రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్ మరియు ర్యాపిడ్ ప్రోటోటైపింగ్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సాధికారత, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామికశక్తిని సృష్టించడం, యువతలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంపై భారత ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న అంశాలకు అనుగుణంగా ఉంది.

శామ్సంగ్ బీకేసీ లైఫ్‌స్టైల్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ కంపెనీ అయిన శామ్సంగ్, భారతదేశంలో తన మొదటి ఆన్‌లైన్-టు-ఆఫ్‌లైన్ (వో2వో) లైఫ్‌స్టైల్ స్టోర్‌ను ప్రారంభించింది. ముంబైలో రిటైల్, లీజర్, డైనింగ్ లకు సంబంధించి ఇటీవలే ప్రారంభించబడిన అల్ట్రా లగ్జరీ కేంద్రం జియో వరల్డ్ ప్లాజా మాల్‌లో ఈ స్టోర్ ప్రారంభించబడింది. ప్రీమియం వినియోగదారులు, సాంకేతిక ఔత్సాహికుల అవసరాలను తీర్చేలా శామ్సంగ్ బీకేసీ స్మార్ట్ ఫోన్లు మొదలుకొని టెలివిజన్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఇతర ఉత్పత్తుల వరకు వాటి తాజా ఏఐ అనుభవాలను అందిస్తుంది. వినియోగదారు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులకు సంబంధించి ఏఐ ఫర్ ఆల్ నుండి మొబైల్ పరికరాలకు సంబంధించి 'గెలాక్సీ ఏఐ' వరకు అన్నీ ఒకే పైకప్పు క్రింద బీకేసీ లైఫ్‌స్టైల్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్ లో అందుబాటులో ఉంటాయి.

ఎస్ఎస్డీ 990 ఈవీవోను ఆవిష్కరించిన శామ్సంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్సంగ్, కంపెనీ యొక్క సాలిడ్ స్టేట్ డ్రైవ్‌ల శ్రేణికి సరికొత్త జోడింపుగా సరికొత్త ఎస్ఎస్డీ 990 ఈవీవోను పరిచయం చేసింది. మెరుగైన శక్తి సామర్థ్యంతో, ఎస్ఎస్డీ 990 ఈవీవో గేమింగ్, పని, వీడియో ఎడిటింగ్, ఫోటో ఎడిటింగ్ వంటి రోజువారీ కంప్యూటింగ్ అనుభవాలను మెరుగుపరచడానికి రూపొందించబడిన శక్తివంతమైన పనితీరును అందిస్తుంది. సెకనుకు 5,000 ఎంబీ వరకు, సెకనుకు 4,200 ఎంబీ వరకు సీక్వెన్షియల్ రీడ్, రైట్ వేగంతో అమర్చబడి వినియోగదారులకు ఆదర్శవంతమైన పరిష్కారంగా దీనిని భావిస్తున్నారు.

మునిసిపల్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు నూతన హంగులతో ఏర్పాటుచేసిన మెయిన్ కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర రావు, రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను వారి తనయులు నియోజకవర్గ యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ సిబ్బంది, వార్డు కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాతో ప్రజల్లో పెరిగిన క్రీడా సంస్కృతి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆడుదాం ఆంధ్రాతో ప్రజల్లో క్రీడా సంస్కృతి పెరిగిందని, జీవనశైలిలో ఆటలను భాగం చేయటం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి పోటీలను కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల్లో క్రీడా సంస్కృతిని పెంపొందించి ఆరోగ్య సమాజ నిర్మాణంతో పాటు మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకు ఈ క్రీడా పోటీలు దోహదపడతాయన్నారు. ఈ జిల్లా స్థాయి పోటీల్లో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ కేటగిరిల్లో జరిగే పోటీలు మూడు రోజులు పాటు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలైన జట్లు ఫిబ్రవరి 6 నుంచి విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పాల్గొంటాయని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5లక్షలు, ద్వితీయ స్థానానికి రూ.3లక్షలు, తృతీయ స్థానానికి రూ.2లక్షలు నగదు బహుమతి లభిస్తాయని తెలిపారు. బాడ్మింటన్ విభాగంలో మొదటి స్థానం విజేతకు రూ.2లక్షలు, ద్వితీయ స్థానానికి రూ.లక్ష, తృతీయ స్థానంలో నిలిచిన విజేతకు రూ.50వేలు బహుమతులు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా జేసీ, ఆడుదాం ఆంధ్రా పోటీల జిల్లా నోడల్ అధికారి డాక్టర్ పీ.సంపత్‌కుమార్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర పోటీల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందన్నారు. ఫిట్‌నెస్‌ను పెపొందించేందుకు, క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జిల్లా స్థాయి క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, కేటగిరి పోటీల విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ మతులుగా వరుసగా రూ. 60వేలు, రూ. 30వేలు, రూ. 10వేలు అందజేయటం జరుగుతుందని తెలిపారు. క్రీడా స్ఫూర్తితో ఈ పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్ అనిత, డిప్యూటీ కలెక్టర్ కిరణ్‌మయి, డీఎస్‌డీవో అజీజ్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అంబాసిడర్లు అబ్దుల్ రజాక్, భావన పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లో సూర్య చరిష్మాకు బంగారు పతకం

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 27 నుంచి 30 వరకు చెన్నైలో జరుగుతున్న ఖేలో ఇండియా బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ లో శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థిని టి సూర్య చరిష్మా బంగారు పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. పద్మజా తెలిపారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ అండర్ -19 బాలికల సింగిల్స్ విభాగంలో బంగారు పతకం సాధించి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన చరిష్మాను కళాశాల అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థినిలు అభినందించారు.

మా సొమ్ము ఇవ్వటానికి నిబంధనలెందుకు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): మా సొంత ఖాతాల నుండి దాచుకున్న డబ్బు మాకు తిరిగి చెల్లించడానికి ప్రభుత్వం నిబంధనలు పెట్టి చెల్లించకుండా ఉండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా నాలుగు రోజుల రిలే నిరాహార దీక్ష సందర్భంగా మొదటి రోజు ఎన్టీఆర్ జిల్లాలో నిరాహార దీక్ష అలంకార్ కార్ సెంటర్ లో ఈ రోజు ధర్నా చౌక్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా యు.టీ.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యు టీ.ఎఫ్ గతంలో చేసిన పోరాట ఫలితంగా పి.ఎఫ్ కు సంబంధించిన కొంత అమౌంట్ జమ చేశారని ,పోరాటం చేస్తే తప్ప మాకు రావాల్సిన సొమ్ము మాకు తిరిగి ఇవ్వరా అని ఘాటుగా విమర్శించారు.. జాయింట్ స్టాప్ కౌన్సిల్ సమావేశంలో ఇచ్చిన హామీని కూడా నెరవేర్చకపోతే ఎవరిని మేము తప్పు పట్టాలని అడిగారు. మంత్రి వర్గ ఉప సంఘం హామీ మేరకు 2023 సెప్టెంబర్ లో మా బకాయిలు ఇంతవరకు చెల్లించకపోవడం, దీనికోసం ఉద్యోగ ఉపాధ్యాయులు రోడ్లమీదకి రావటం దారుణమైన విషయం అని చెప్పి విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు మచ్చా శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శులు శ్రీ బి. సి. హెచ్ సూర్యనారాయణ, జే.సుధా నంద్, ఏ.అనంత కుమార్, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు యల్.చంటి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె .నాగేశ్వర రావు, జి.ఇసాక్, సుబ్రమణ్యం, జిలానీ, బిట్టు సత్యనారాయణ, ఏ.భరత్, ఎం.లలిత శ్రీ, చలపతిరావు, రామారావు, సుబ్బా రెడ్డి, సి. హెచ్.వెంకట రమణ, ఎం. శ్రీనివాస్ రావు, మాధవమ్మ వివిధ మండలాల నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

2న అజంట్ ఓవర్సీస్ ఆధ్వర్యంలో విదేశీ విద్యపై అవగాహనా సదస్సు

- యుకె, అమెరికా, ఆస్ట్రేలియా నుండి వర్శిటీ ప్రతినిధులు రాక

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: అజంట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఎ 2వ తేది ఎం.జి.రోడ్డు పాతూరి టవర్స్ నందు గల అజంట్ విజయవాడ క్యాంపస్లో ఎడ్యుకేషన్ ఫెయిర్ విదేశీ విద్యపై అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్లు అజంట్ విజయవాడ శాఖ మేనేజర్ ప్రశాంత్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సంస్థ కార్యాలయంలో విదేశీ విద్య అవగాహనా సదస్సుకు సంబంధించిన పోస్టర్ను బుధవారం ఆయన అవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విదేశాలలొ విద్యను అభ్యసించాలనుకునే వారు వివిధ విశ్వవిద్యాలయాల గురించి సమాచారం సేకరిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం ముగియనున్న తరుణంలో ఇప్పటి నుండే ఉన్నత విద్య కోసం విదేశీ విశ్వవిద్యాలయాల పట్ల ఆసక్తి చూపుతున్నారని అన్నారు. అయితే అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యుకెలలో ఉన్నత విద్యను చదవాలనుకునే వారికి అవగాహన కల్పించడం కోసం ఆయా దేశాలకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు విజయవాడ వచ్చి అవగాహన కల్పించనున్నారని తెలిపారు. 20 దేశాలకు చెందిన ప్రముఖులు నగరానికి రానున్నారని తెలిపారు. ఆయా వర్శిటీల ప్రతినధులతో విద్యార్థులు స్వయంగా మాట్లాడి వారికి నచ్చిన కోర్సులలో అడ్మిషన్ తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. 2వ తేదీ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే సదస్సు స్వీట్ మ్యాజిక్ ప్రక్కన గల అజంట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కార్యాలయం నందు జరుగుతుందని తెలిపారు. ఈసదస్సులో వారి కోర్సులు, స్కాలర్షిప్ పొందే అవకాశం. ఐఇఎటిఎస్ పరీక్ష, విద్యా రుణాలు, విసా తదితర వాటిని గురించి తెలియచేయడంతో పాటు విదేశాలలో చదవాలనుకునే వారికి అన్ని సౌకర్యాలను కల్పించనున్నారని తెలిపారు. వివరాలకు 0866 - 6912525 ఫోన్ ద్వారా సంపదించి రాజి సేషన్ చేయించుకోవచ్చని తెలిపారు.

ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ఆమోదించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : మాదిగల చిరకాల కోరిక అయిన వర్గీకరణ బిల్లు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి అమోదించటం,రానున్న ఎన్నికల్లో మాదిగలకు చట్టసభలో రాజకీయ సమన్యాయం చేయాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వర రావు మాదిగ హెచ్చరించారు. బుధవారం జింఖానాగ్రౌండ్‌లో మాదిగ,రెల్లి,డక్కలి ఉపకులాలతో యుద్ధభేరి మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.జె.పి. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో పెడతామని బిజెపి నాయకులు చెప్పి 10 ఏళ్ళు గడుస్తున్నా ఎందుకు చట్టం చేయలేదని నిలదీశారు.గతంలో ఏ కమిటి లేకుండానే ఈ.బి.సి లకు పార్లమెంటులో చట్టం చేసిన మోడీ ఈ ఎన్నికల్లో మహిళా బిల్లుకు చట్టం చేసిన మోడి వర్గీకరణపై ఇప్పటికే అనేక కమీషన్లు వేసిన నివేదికలు ఉన్నాయని వాటి ఆధారంగా బిల్లు పెట్టి చట్టం చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుడా వర్గీకరణపై కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని అందుకు అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించాలన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పక్షాలు మాదిగలకు వాటి ఉపకులాలకు 21 అసెంబ్లీ,4 పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మాదిగలు తక్కువగా ఉన్నారనే ప్రచారం మానుకొవాలని రిజర్వేషన్ స్థానాలు సమంగా పంచాలన్నారు. గతంలో మందాకృష్ణ తెలంగాణ బిల్లు పెట్టండి వర్గీకరణ బిల్లును అపండి అని అడ్డుకున్న సంగతి మరువరాదన్నారు. ఈ సభలో పలు జిల్లాల నుండి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

చౌటుపల్లిలో రూ.61.52 లక్షల నిధులతో నిర్మించిన ట్యాంకర్ నీటిని ప్రారంభించిన కొడాలి నాని

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ రూరల్ మండలం చౌటపల్లి గ్రామంలో రూ. 61.52 లక్షల జల్ జీవన్ మిషన్ నిధులతో నిర్మించిన ఓహెచ్ ఆర్ఎస్ ట్యాంకర్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) బుధవారం ప్రారంభించారు. తొలుత పంపుహౌస్ రూమ్‌ను సర్పంచ్ వెలగలేటి రమ్య ప్రారంభించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలతో కలిసి శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నాని మాట్లాడుతూ. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా సిఎం జగన్ ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ దేశానికె ఆదర్శంగా నిలిచిందన్నారు. వందలాది కోట్ల రూపాయలతో గుడివాడలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేని కబోదులుగా ప్రతిపక్షాలు మిగిలాయని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గద్దె పుష్పరాణి, జడ్పిటీసి గొల్ల రామకృష్ణ, వైస్ ఎంపిపి బట్టు నాగమల్లేశ్వరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి, తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో వెంకటరమణ, జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, నాయకులు మేకల సత్యనారాయణ, కారె జోసఫ్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పేరుతో రాష్టాన్ని నాశనం చేస్తున్నారు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వైకాపా ప్రభుత్వం ఎన్నికల్లో గెలవడానికి సంక్షేమ పథకాలు పేరుతో రూపొందిస్తున్న ఆర్థిక విధానాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర లోటు బడ్జెట్ దిశగా పయనిస్తోందని ఛార్టర్డ్ అకౌంటెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫారం రాష్ట్ర అధ్యక్షులు నేతి మహేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు.బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకులు గెలుపు రాజకీయాల కోసం అన్నట్టు ఆర్థిక విధానాలను రూపొందించి ఆర్థిక లోటు ఉన్న రాష్ట్రంగా దేశంలో నిలిపారని మండిపడ్డారు. తీసుకొస్తున్న అప్పులు సంక్షేమ పథకాలకు ఖర్చు పెడుతూ అభివృద్ధిని గాలికి వదిలేసారన్నారు.రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై సగటున నాలుగున్నర లక్షల రూపాయలు నేటికి అప్పు ఉందన్నారు. అర్థశాస్త్రం మూల సిద్ధాంతం ప్రకారం ఉన్న వనరులతో సాంఘిక ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆయా రాష్ట్రాల బడ్జెట్ ల రూపకల్పన ఉండాలన్నారు.ఆర్థిక వ్యవస్థ మందపడిగా ఉంటే మౌలిక సదుపాయాలకు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దురదృష్టవశాత్తు రాష్ట్రంలో నేడు ఆ పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు ఇలాగే కొనసాగితే రాష్ట్రం ఏదోకటి పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఆర్థిక విధానం అవసరమైన సాంఘీక సంక్షేమం అలాగే తెచ్చిన అప్పులు కొంత వడ్డీల చెల్లింపపులకు ఉపయోగించిన తరువాత అదాయం పెంచే మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు. పోలవరం కేంద్ర ప్రాజెక్ట్ కాబట్టి మొత్తం అయ్యేఖర్చులను రాబోయే కేంద్రప్రభుత్వమే భరించే విధంగా కార్యచరణ చేపట్టాలన్నారు. అమరావతి ప్రాజెక్ట్ స్వయం సంవృద్ధితో కూడిన ప్రాజెక్ట్ కాబట్టి ఆమరావతిని వేగంగా పూర్తి అయ్యేవిధంగా ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్రం తీవ్రమైన అర్థిక లోటుతో ఉంది కాబట్టి విభజన హామీలలొ ఒకటైన ప్రత్యేక హోదా సాధించే విధంగా కార్యచరణ ఉండాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు విధానంతో పాటు పెట్టుబడులను ఆకర్షించటానికి టాక్స్ రాయితీలు వచ్చే విధంగా ఉండాలన్నారు. వ్యవసాయం చేస్తున్న రైతులను గుర్తించి అందరికి గుర్తింపు కార్డులు ఇవ్వటంతో పాటు తక్కువ వడ్డీకి రుణాలను ఇచ్చే విధంగా పథకాలు రూపొందించాలన్నారు. మార్కెట్‌లో ధరలు మీద అధారపడి ఉంటాయి కాబట్టి అక్కడ అవసరాలను గుర్తించి అందుకుఅనుగుణంగా రైతులు పంటలు పండించే విధంగా ఒక వ్యవస్థ ఉండాలన్నారు. పంటభీమా ప్రతి ఒక్కరైతుకి గ్రామస్థాయిలో వర్తించే విధంగా ప్రభుత్వమే దగ్గరుండి రైతు భిమా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఛార్టర్డ్ అకౌంటెంట్ ,ఫోరం సెక్రటరీ బొప్పన రాజశేఖరరావు,జొన్నలగడ్డ శ్రీనివాస్,డాక్టర్ కె.వసుంధర పాల్గొన్నారు.

కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్‌లో అక్రమ తవ్వకాలు అడ్డు కోవడంలో విఫలమైన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఎన్‌టిఆర్ జిల్లా కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్ లో అక్రమ తవ్వకాలు అడ్డు కోవడంలో విఫలమైన విజయవాడ సి.పి., ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్, మైన్స్ డైరెక్టర్, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు సెక్రటరీలకు జైలు శిక్ష విధించాలని కోరుతూ ఎన్‌జిటి లో పిటిషన్ దాఖలు చేసిన సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షులు,హైకోర్టు న్యాయవాది పాలేటి మహేశ్వరరావు తెలిపారు. బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ జిల్లా కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో వేల కోట్ల రూపాయలు అక్రమ మైనింగ్ జరుగుతున్న విషయం అందరికీ విదితమే.దానిపై ఢిల్లీ బెంచ్ జాయింట్ కమిటీని ఏర్పాటు చేసి మార్చిలో విచారణ జరపగా వందలకోట్ల అక్రమ మైనింగ్ జరిగినదని నిర్ధారించి ఎన్‌జిటి కి నివేదిక ఇవ్వటం జరిగిందన్నారు. దానిపై స్పందించిన ఎన్జటి ప్రిన్సిపల్ బెంచ్ ఢిల్లీ వారు కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో అక్రమ మైనింగ్ను నిరోధించాలంటూ సిపి విజయవాడ కలెక్టర్, ఎన్.టి.ఆర్ జిల్లా వారికి, డైరెక్టర్, మైన్స్ అండ్ జియాలజీ ఏపి వారికి, మెంబర్ సెక్రటరీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారికి ఆదేశాలు జారీ చేయటం జరిగినది, అలాగే కేసు సత్వర విచారణ కొరకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, సదరన్ బెంచ్ వారు కూడా అక్రమ మైనింగ్పై కఠిన చర్యలు తీసుకొని దానిని నిరోధించాలంటూ సిపి, కలెక్టర్, డైరెక్టర్ మైన్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సెక్రటరీ లను ఆదేశించినా గత కొద్దికాలంగా వైయస్ఆర్పిపి నాయకులు, మంత్రులు,నాయకుల కనుసన్నలలో వందల కోట్ల అక్రమ మైనింగ్ జరుగుతూ ఉన్నది. దానిపై పలుమార్లు సిపికి, కలెక్టర్, మైన్స్ డైరెక్టర్, ఎపిపిసిబి సెక్రటరికి తెలిపినా ఎటువంటి ఫలితం లేదు. ఒక్క కొత్తూరు తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్ చుట్టు ప్రక్కల సుమారు 1000 ఎకరాల్లో 2500 కోట్ల రూపాయల సహజవనరులను వైయస్ఆర్పిపి నాయకులు కొల్ల గొట్టడం జరిగిందన్నారు. పలు ఎస్సైన్డ్ భూములను కూడా బెదిరించి లాక్కొని వాటిలో అక్రమ మైనింగ్ జరుగుతుందన్నారు..2500 కోట్లు సహజ వనరులను ఒక్క కొత్తూరు తాడేపల్లి లోనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దోచేసింది ముఖ్యమంత్రి అనుచరులు అయిన తలశిల రఘురామ్, బాపట్ల ఎంపీ నందిగామం సురేష్ లు ఆధ్వర్యంలో మైనింగ్ జరుగుతుంది ఇన్ని జరిగినా కూడా పోలీస్ ,మైనింగ్ తదితర డిపార్టుమెంట్ల ఏమి చేస్తున్నాయి అని ప్రశ్నించారు ఏరోజున మైనింగ్ జరిగిందో సెక్షన్ 26 కింద ఎవరైతే మైనింగ్ అక్రమంగా తరలించారో వారిపైన కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్ర బాబు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి మా టీమ్ కొత్తూరు తాడేపల్లి లో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై పనిచేసిందన్నారు.ఉమ్మడి కృష్ణా జిల్లా లో 5 వేల కోట్లు అక్తమ మైనింగ్ జరిగింది ఆ డబ్బుతో ఓట్లను కొనాలని చూస్తున్నారన్నారు.

రాష్ట్రానికి సీఎం జగన్మోహన్‌రెడ్డినే కావాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపినందుకే రాష్ట్రానికి సీఎం జగన్ అవసరమని అన్ని వర్గాలప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే, సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం విజయవాడ బుడమేరు మధ్యకట్ట ప్రాంతంలో ఆయన గడపగపడలో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఏ నాయకుడు చేయని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధితో ముందుకు నడిపిస్తున్నారన్నారు. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో చెప్పిన హామీలన్నింటిలో ఏమేమి నెరవేర్చాము, ఏ ఇంటికి ఏయే సంక్షేమ పథకాలు అందాయి అని ధైర్యంగా ప్రతి గడప కు వెళ్లుచున్నామన్నారు. ప్రభుత్వం నవరత్నాల పథకం కింద అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన,వైఎస్సార్ ఆసరా, చేదోడు, వాహనమిత్ర, పింఛన్లు, నాడు నేడు, గడపగడప మన ప్రభుత్వం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చడం జరిగిందని తెలిపారు. బొండా ఉమా బుడమేర వాసులు అసహించుకుంటున్నారన్నారు. 30వ డివిజన్‌లో సుమారు 23 కోట్ల రూపాయాలతో అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం జగన్ పాలన మళ్ళీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతూ శైలజారెడ్డి, ఎమ్మెల్సీ రుహూల్లా, సెంట్రల్ నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, నేతలు పాల్గొన్నారు.

వెంకయ్య నాయుడికి ఏలూరి అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మాజీ భారత రాష్ట్రపతి వెంకయ్య నాయుడికి సీనియర్ రాజకీయ నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రరెడ్డి అభినందనలు తెలియజేశారు. వెంకయ్యకు కేంద్రం పద్మవిభూషణ్ ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణమని ఈ సందర్భంగా ఏలూరి పేర్కొన్నారు. తెలుగు రాజకీయాలతో పాటుగా, దేశ రాజకీయాలకు విలువ నేర్పిన యోధుడు వెంకయ్య నాయుడు. నిరంతరం ఆయన తెలుగు భాష అభివృద్ధి కోసం, తెలుగుజాతి కోసం పనిచేశారని తెలిపారు. సమకాలీన రాజకీయాలు విలువలతో ఉన్నప్పుడు దేశ ప్రజలకు మేలు జరుగుతోందని వెంకయ్య సూచనలు నేటికి ఆదర్శమని అన్నారు. కొత్తగా ఫార్మా రంగం ఎలాంటి అడుగులు వేస్తోందని రీసెర్చ్ రంగంలో వస్తున్న మార్పుల గురించి ఏలూరి వివరించారు. రీసెర్చ్ ఎంతగా అభివృద్ధి చెందితే ప్రజలకు అంత మేలు జరుగుతోందని అభిప్రాయపడ్డారు.